క్లుప్తంగా

శిక్షణ తరగతులకు విధిగా హాజరుకావాలి

నగర కమిషనర్, తూర్పు ఆర్వో కీర్తి చేకూరి



నెహ్రూనగర్: ఎన్నికల కమిషన్ ఆదేశాల ఈ నెల 15,16 తేదీల్లో ఏసీ కాలేజీలోని మొదటి అంతస్తు లైబ్రరీ బిల్డింగ్‌లో మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణకు పీఓ(పోలింగ్ ఆఫీసర్)లు, ఏపీఓ(అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్)లు విధిగా హాజరుకావాలని నగర కమిషనర్, తూర్పు ఆర్వో కీర్తి చేకూరి ఆదేశించారు. ఏసీ కాలేజీలోని ట్రైనింగ్ సెంటర్‌ను ఆదివారం ఆమె పరిశీలించారు. అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ఓ వెంకటలక్ష్మి, సిటీ ప్లానర్ ప్రదీప్, డీఈఈ రమేష్ బాబు, ఏఈ సునీల్, మేనేజర్ యస్.యస్. ప్రసాద్, సూపరింటెండెంట్లు పద్మనాభరావు, శివన్నారాయణ, రెహమాన్ పాల్గొన్నారు.

అగ్రగామి భారత్ బీజేపీ లక్ష్యం



గుంటూరు మెడికల్: బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో బీజేపీ 2024 ఎన్నికల మేనిఫెస్టో రిలీజ్ చేశారు. దీన్ని పురస్కరించుకుని స్థానిక కొత్తపేటలో బీజేపీ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ విలేకరులతో మాట్లాడారు. భారతదేశాన్ని 2047 కల్లా ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలబెడతామన్నారు. 14 అంశాలతో కూడిన మేనిఫెస్టోని విడుదల చేసినట్లు వెల్లడించారు. 70 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు సైతం ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా ఐదు లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యాన్ని అందిస్తున్నామని చెప్పడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. కుల, మత, ప్రాంత తేడాలు లేకుండా అందరికీ సమాన ప్రాధాన్యత కల్పిస్తూ మేనిఫెస్టోను విడుదల చేసినట్లు చెప్పారు. రాబోయే రోజులలో సబ్సిడీతో పైపులైన్ ద్వారా గ్యాస్ అందజేస్తానని, మహిళలను లక్షాధికారులు చేస్తానని మోదీ చెప్పడం అభినందనీయమని పేర్కొన్నారు. సమావేశంలో బీజేపీ నేతలు షేక్ రఫీ, రమణ, కామేపల్లి వెంకటేశ్వరరావు, షేక్ గౌస్ పీర్, రవూఫ్ పాల్గొన్నారు.

కళాకారులు, చేతివృత్తుల వారికి అండంగా ఉంటాం

వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి కిలారి రోశయ్య



నెహ్రూనగర్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కళా, సాహిత్య, వృత్తి రంగాల్లో రాణించే వారికి అండగా ఉంటుందని, భవిష్యత్తులో కూడా వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆ పార్టీ గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారి రోశయ్య పేర్కొన్నారు. విశ్వకర్మ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం అమరావతి రోడ్డులోని ఓ ఫంక్షన్ హాలులో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ఏపీ, తెలంగాణాలోని ప్రముఖ వ్యక్తుల్ని సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కిలారి రోశయ్య మాట్లాడుతూ కళాకారులకు ప్రత్యేక పెన్షన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం రోశయ్యను ట్రస్ట్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బాల బ్రహ్మాచారి, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి సున్నం మల్లికార్జునరావు, అన్నవరపు రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీ గౌరీ విశ్వేశ్వరస్వామి కల్యాణం



పాత గుంటూరు: బ్రాడీపేట రెండో లైనులోని శ్రీ గౌరీ విశ్వేశ్వరాలయంలో స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా ఆదివారం కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు జరిపారు. అనంతరం అర్చకుడు గౌరీ విశ్వేశ్వరశర్మ కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఉభయదాతలుగా పొన్నలూరి సీతారామాంజనేయులు, సీతారత్నకుమారి దంపతులు పాల్గొన్నారు. భక్తులు స్వామిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి, పవన్‌కుమార్ శర్మ, చక్రపాణి పర్యవేక్షించారు.

అంబేడ్కర్ ఆలోచనా విధానమే జగనన్న మార్గం

- శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి
- ప్రపంచ మేధావి అంబేడ్కర్
- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్య వరప్రసాద్



బృందావన్ గార్డెన్స్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న విప్ అప్పిరెడ్డి, డొక్కా తదితరులు



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రతినిధులు

పట్నంబజారు: భిన్నత్వంలో ఏకత్వం గల భారతదేశం, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం కారణంగా ప్రపంచంలోనే అదిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా విరాజిల్లుతున్నట్లు శాసనమండలి విప్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి చెప్పారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం బృందావన్ గార్డెన్స్‌లోని ఆయన కార్యాలయంలో ఎస్సీ విభాగం నేత ఆలా కిరణ్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విప్ అప్పిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి అంబేడ్కర్ ఆలోచనా విధానంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. అణగారిన వర్గాలకు ఆశాజ్యోతిగా మారి అట్టడుగున ఉన్న వారిని అందలమెక్కిస్తున్నారని కొనియా



అంబేడ్కర్ భవన్‌లో ఏపీ షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులు

డారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్ నేతృత్వంలో ఇటు వైఎస్సార్ సీపీ అటు ప్రభుత్వం అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా సమ సమానత్వ సాధనకు ఎంతగానో కృషి



పాత గుంటూరులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాల మహానాడు నేతలు

చేస్తున్నాయని తెలిపారు. న్నారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము), రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు

నెహ్రూనగర్: ప్రపంచ దేశాల్లో కెల్లా అత్యంత ప్రభావంతమైన రాజ్యాంగాన్ని దేశానికి అందించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఏపీ మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిమెట్ల ఇస్సాక్ పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని పాత గుంటూరులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు అంబేడ్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో రాజేష్‌కుమార్, జస్వంత్, శ్రీధర్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

- నగరంలో అంబేడ్కర్ జయంతి వేడుకల్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. లాడ్జి సెంటర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐడియల్ దళిత్ ఉమెన్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గోళ్లమూడి రాజసుందరబాబు ఆధ్వర్యంలో లాడ్జి సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కొబ్బరి కాయలు కొట్టి నివాళులర్పించారు.కార్యక్రమంలో సంఘ నాయకులు బేతపూడి భారతి, నాయకులు పాల్గొన్నారు.
- బహుజన మహాసభ కేంద్ర కమిటీ కార్యదర్శి జీఆర్ భగత్ సింగ్ అధ్వర్యంలో లాడ్జి సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏపీసీపీడీసీఎల్ రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ కె భాస్కర్, జూపూడి శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఇద్వా సంఘ నాయకులు

- ఏపీ షెడ్యూల్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ జనరల్ మేడిద బాబూరావు, రాష్ట్ర అధ్యక్షులు పి. నస్రుత్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం మంగళదాస్ నగర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏపీపీ బొద్దు కోటేశ్వరరావు, జిల్లా పరిషత్ స్టాండింగ్ కౌన్సిల్ వి. జయపాల్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యోహాను, రవి, వెంకటస్వామి పాల్గొన్నారు.



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జోసఫ్ సుధీర్‌బాబు, ఎస్టీయూ నాయకులు

- మాలమహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ల అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో లాడ్జి సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత, గిరిజనుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన అంబేడ్కర్ చిరస్మణీయుడని కొనియాడారు.
- భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ల ప్రకాష్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం, కుల నిర్మూలనలో అంబేడ్కర్ కృషి ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు సురేష్, కోటేశ్వరరావు, మాల్యాద్రి, బండ్ల కాంతారావు పాల్గొన్నారు.
- స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు ఆధ్వర్యంలో నగరంలోని సంఘ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సుబ్బయ్య, ప్రభాకర్, రమణ, కిశోర్, రవి, షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

గుంటూరు ఎడ్యుకేషన్: సమాజంలో సమానత్వాన్ని కాంక్షించిన అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ (ఆర్‌యూపీపీ) రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి. సాంబయ్య తెలిపారు. ఆదివారం భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా బ్రాడీపేటలోని సంఘ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు నడికోట భాస్కరరావు, బి. బసవ లింగయ్య, పి.బాబు, పి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

- లాడ్జి సెంటర్లోని అంబేడ్కర్ విగ్రహానికి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్కౌట్స్,గైడ్స్ ఎస్ఓసీ పి. శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి ఇ.అనిల్‌కుమార్, జిల్లా కార్యనిర్వాహక కమిషనర్ శ్రీహరి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఉప్పాల రామమోహనరావు, ఘంటా కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటు పడిన అంబేడ్కర్ గొప్ప మానవతావాది అని ఎస్టీయూ ఏఐఎస్టీఎఫ్ జాతీయ ఆర్థిక కార్యదర్శి సీహెచ్ జోసఫ్ సుధీర్‌బాబు పేర్కొన్నారు. ఎస్టీయూ భవన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు డి. పెదబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే సుబ్బారెడ్డి, నాయకులు కె. విజయ్‌బాబు, వాసిమళ్ల ప్రసాద్, ఏపీ ప్రసాద్, ఎల్. వీరాంజనేయులు, అంబరీష్, డీఏ జోసఫ్ పాల్గొన్నారు.



బహుజన మహాసభ ఆధ్వర్యంలో నివాళులు



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆర్‌యూపీపీ నాయకులు

బీజేపీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు

గుంటూరు మెడికల్: బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ దారా అంబేడ్కర్ ఆధ్వర్యంలో లాడ్జి సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పలువురు బీజేపీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర, ఎస్సీ మోర్చా నాయకులు శీలం కోటేశ్వరరావు, మహా లక్ష్మయ్య, బూసి స్టాలిన్ బాబు, పార్టీ నేతలు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న బీజేపీ నేతలు

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేడ్కర్ కృషి



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ముస్తఫా, నూరిఫాతిమా తదితరులు

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్‌ముస్తఫా, వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి షేక్ నూరిఫాతిమా అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బ్రహ్మానందరెడ్డి స్టేడియం సమీపంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నియోజకవర్గంలోని రైల్వే స్టేషన్, బొమ్మలసెంటర్, బొంగరాలబీడు ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం బీఆర్ అంబేడ్కర్ పాటుపడ్డారని తెలిపారు. తూర్పు నియోజకవర్గ అభ్యర్థి నూరిఫాతిమా మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం నిర్మూలనకు అంబేడ్కర్ కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు, వైఎస్సార్ సీపీ నేతలు జియాఉర్ రెహ్మాన్, గులాం రసూల్, పాపతోటి అంబేడ్కర్, పార్టీ నేతలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, పలు కార్పొరేషన్‌ల చైర్మన్లు పాల్గొన్నారు.

దేశానికి దిక్సూచి అంబేడ్కర్ రాజ్యాంగం



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే రోశయ్య, డొక్కా తదితరులు

అంబేడ్కర్ జయంతిని పురస్కరించుని లాడ్జి సెంటర్‌లోని ఆయన విగ్రహానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి, పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య, పార్టీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కిలారి రోశయ్య మాట్లాడుతూ భారతదేశానికి దశ, దిశ చూపిన దిక్సూచి బాబాసాహెబ్ అంబేడ్కర్ అని కీర్తించారు. అన్నివర్గాలకు మేలు చేకూరే విధంగా అత్యంత పవిత్రమైన రాజ్యాంగాన్ని నిర్మించి ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిస్తున్న వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. అంబేడ్కర్ భావజాలంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు. .

కీళ్ల నొప్పులను నిర్లక్ష్యం చేయొద్దు



మాట్లాడుతున్న డాక్టర్ ప్రత్యూష రాజవరపు

గుంటూరు మెడికల్: కీళ్ల నొప్పులను అశ్రద్ధ చేయకుండా తొలిదశలోనే నిపుణులైన వైద్యుల్ని సంప్రదిస్తే తీవ్రతను తగ్గించవచ్చని, కీళ్ల మార్పిడి అవసరాన్ని చాలా వరకు నిరోధించవచ్చని ప్రత్యూష రుమటాలజీ కేర్ వ్యవస్థాపకులు డాక్టర్ ప్రత్యూష రాజవరపు తెలిపారు. బ్రాడీపేటలోని ఎస్‌హెచ్ఓ భవనంలో ఎస్‌హెచ్ఓ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా ఆదివారం ఉదయం నిర్వహించిన అవగాహన సభ, ఉచిత వైద్య సలహా శిబిరంలో డాక్టర్ ప్రత్యూష పాల్గొని ప్రసంగించారు. సభకు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ టి. సేవకుమార్ అధ్యక్షత వహించారు. డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ కీళ్లనొప్పులకు గల కారణాలలో రుమటాయిడ్ ఆర్థరైటిస్ అంటే కీళ్ల వాతం, ఆస్టియో ఆర్థరైటిస్, గౌట్, ఆస్టియో పోరోసిస్ వంటివి పేర్కొనదగినవి తెలిపారు. రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఆటో ఇమ్యూన్ వ్యాధి అని, తొలి దశలోనే చికిత్స పొందుతే వ్యాధి తీవ్రతను చాలావరకు నిరోధించవచ్చని చెప్పారు. నేడు ఎక్కువ మందిలో విటమిన్–డి లోపం, మహిళలలో ఆస్టియో పోరోసిస్‌ను గుర్తిస్తున్నట్లు చెప్పారు. రక్తంలో పెరిగిన యూరిక్ యాసిడ్ గౌట్ కు కారణమవుతుందని తెలిపారు. ఏ కీళ్ల నొప్పులైనా వైద్యుని సంప్రదించకుండా మందులు వాడకూడదని సూచించారు. సభాధ్యక్షులు డాక్టర్ తాతా సేవకుమార్ మాట్లాడుతూ వ్యాధుల విషయంలో ప్రజలు శాస్త్రీయ అవగాహనతో మెలగాలని తెలిపారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి.ధనుంజయరెడ్డి మాట్లాడుతూ సొంత వైద్యం ఎంత మాత్రం మంచిది కాదని సూచించారు. కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ పావులూరి రమేష్, సభ్యులు సీహెచ్.సత్యనారాయణ, విశ్రాంత గ్రంథాలయ అధికారి జి.వి.ఎస్. ప్రసాద్ పాల్గొన్నారు.

చంద్రశేఖరరావు సాహితీ సేవ ప్రశంసనీయం

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్



చరణ్ పరిమికి పురస్కారాన్ని అందిస్తున్న డాక్టర్ ప్రసూన

పాత గుంటూరు: దళిత తత్వం, సామాజిక స్పృహ, వర్గ దృక్పథం కలగలిసిన సాహితీవేత్త డాక్టర్ వి. చంద్రశేఖరరావు అని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ పేర్కొన్నారు. బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో ఆదివారం డాక్టర్ బి. చంద్రశేఖరరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ చంద్రశేఖరరావు విమర్శలు, ప్రశంసలకతీతంగా స్నేహభావంతో తన జీవిత ప్రయాణాన్ని కడదాకా కొనసాగించారని తెలిపారు. సభకు అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖరరావు పేరుతో 2024 సాహిత్య పురస్కారాన్ని ప్రముఖ రచయిత చరణ్ పరిమికి ప్రదానం చేసి సత్కరించారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ చంద్రశేఖరరావు సాహిత్యం ఒక ప్రయోగశాలగా, రచనలకు మార్గదర్శకంగా ఉంటుందని వివరించారు. అనువాద రచయిత కందిమళ్ల శివప్రసాద్ మాట్లాడుతూ సినిమా రంగంలోని హిపోక్రసీని అత్యంత ప్రతిభావంతంగా కథల్లోకి తీసుకొచ్చిన రచయితగా, వస్తు శిల్పాల సమ్మేళనంలో భవిష్యత్తుపై ఆశావాహ దృక్పథం కలిగించిన కథకుడిగా చంద్రశేఖరరావు ఖ్యాతి గడించారని తెలిపారు. సాహితీవేత్త కాట్రగడ్డ దయానంద్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. డాక్టర్ బి. ప్రసూన , డాక్టర్ ఎస్. ప్రవంతి, డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు, నల్లూరి రుక్మిణి, డాక్టర్ వి. నాగరాజ్యలక్ష్మి, పలువురు రచయితలు సాహితీవేత్తలు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

గుంటూరు మెడికల్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డిపై శనివారం రాత్రి జరిగిన దాడిని భారతీయ జనతా పార్టీ గుంటూరు తూర్పు నియోజకవర్గం కన్వీనర్ డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. తమ పార్టీ హింసాత్మక కార్యక్రమాలు, వ్యక్తులను ప్రోత్సహించదని, ఇలాంటి సంఘటనలను ఎప్పటికీ సహించేది లేదని పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ఆయన పోలీసులను కోరారు.

జగన్‌పై దాడి చేసిన వారు దేశద్రోహులే...

గుంటూరు ఎడ్యుకేషన్: సీఎం వైఎస్. జగన్‌పై దాడి చేసిన వారు దేశద్రోహులవుతారని అవర్ స్టేట్ అవర్ లీడర్, వైఎస్సార్ ఇంటిలెక్చువల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు జి. శాంతమూర్తి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌పై దాడి వెనుక గల కుట్రలను సమగ్ర విచారణ ద్వారా వెలుగులోకి తేవాలని ఆయన పోలీసు యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు.

నూరి ఫాతిమాను అఖండ మెజార్టీతో గెలిపించండి



పట్నంబజార్: రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే రాష్ట ముఖ్యమంత్రిగా వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి లాంటి నాయకుడు ఉండాలని, గుంటూరు తూర్పు నియోజకవర్గంలో మంచి జరగాలంటే ఎమ్మెల్యే మొహమ్మద్ ముస్తాఫా కుటుంబమే అధికారంలో ఉండాలని కర్నూలు ఎమ్మెల్యే మొహమ్మద్ అబ్దుల్ ఆఫీజ్‌ఖాన్ తెలిపారు. ఆదివారం గుంటూరుకు వచ్చిన ఆయన తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ ముస్తాఫా కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో 98శాతం అభివృద్ధి పనులు జరిగాయని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి షేక్ నూరి ఫాతిమాను అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గుంటూరు ఈస్ట్: చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటనపై పాత గుంటూరు పోలీసులు కేసు నమోదు చేశారు. యాదవబజార్‌కు చెందిన దూళ్ల ప్రభాకర్ (40) పది రోజుల కిందట పాత కక్షల నేపథ్యంలో పోగుల రాంబాబుతో గొడవపడ్డాడు. ఈ సమయంలో రాంబాబు అతడ్ని కొట్టి గాయపరిచాడు. ఆసుపత్రిలో చికిత్స అనంతరం ప్రభాకర్ ఇంటికి వచ్చాడు. తిరిగి అస్వస్థతకు గురవ్వడంతో జీజీహెచ్‌లో చేరాడు. అక్కడే చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతదేహాన్ని మార్చురీకి తరలించారు.

న్యాయ వ్యవస్థ పరిరక్షణకు పాటుపడాలి



వెంకటరెడ్డి, వెంకట సుబ్బారెడ్డిలకు సత్కారం

నగరంపాలెం: న్యాయ వ్యవస్థ పరిరక్షణకు న్యాయవాదులంతా పాటుపడాలని వక్తలు పేర్కొన్నారు. ఇటీవల గుంటూరు బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కాసు వెంకటరెడ్డి, జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాది (జీపీ)గా నియమితులైన మార్నెళ్ల వెంకటసుబ్బారెడ్డిలను రెడ్డి జనాభ్యుదయ మండలి ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. న్యాయమైన తీర్పులు వెలువరించడానికి, న్యాయవ్యవస్థ పక్రియను నిర్వహించేందుకు తోడ్పాటు అందించాలని వక్తలు కోరారు. సభకు మండలి అధ్యక్షుడు అంజిరెడ్డి అధ్యక్షత వహించగా, బార్ కౌన్సిల్ సభ్యులు వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి, మాజీ అధ్యక్షులు పోలూరి వెంకటరెడ్డి, పలువురు న్యాయవాదులు, మండలి సభ్యులు పాల్గొన్నారు.